# విషయసూచిక




సమవయస్క బృంద అభ్యసనం 3





కమ్యూనిటీ మొబిలైజేషన్ 8






సదుపాయాల కల్పన నైపుణ్యాలు 11




## సమవయస్క బృంద అభ్యసనం, కమ్యూనిటీ మొబిలైజేషన్ - ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్ల పాత్ర

కౌమార బాలబాలికలకు సంబంధించిన విషయాల్లోనూ; వారిని తమకోసం, సమాజం కోసం మార్పుకు కారకులయ్యేలా సమీకరించడంలోనూ ఎన్.ఎస్.ఎస్., నెహ్రూయువ కేంద్ర, ఎన్.సి.సి. వాలంటీర్లతో యూనిసెఫ్ భాగస్వామిగా వ్యవహరిస్తోంది. సమవయస్క బృంద అభ్యసనం, సాంఘిక సమీకరణ, సేవా సంస్థలతో కలిసి పనిచేయడం ద్వారా ఈ వాలంటీర్లు కౌమార ప్రాయంలోని వారికి హక్కులను, సదుపాయాలను కల్పించడం విషయంలో కృషి చేస్తారు.

హక్కులు, పథకాలు, సదుపాయాల గురించి తెలుసుకోవడం వల్ల ప్రతి పిల్లవాడికి తన ఉనికి కోసం, విషయావగాహన కలిగిన పౌరుడిగా ఎదగడం కోసం పోరాడే అవకాశం ఉందని తెలుసుకుంటారు. ఇక్కడే జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్.) వాలంటీర్ల అవసరం ఏర్పడుతుంది. కళాశాలల్లో చదువుతున్న యువతరం వేగంగా నేర్చుకుంటారు. వీరిలో సేవాభావం ఉంటుంది. సమాజంలో అవసరమైన మార్పులకోసం వీరు పోరాడగలుగుతారు.

కాబట్టి యూనిసెఫ్‌తో భాగస్వామ్యం సమవయస్కులకు, సమాజానికి ఈ సమాచారం చేరడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

వాలంటీర్ల పాత్ర గురించి మాట్లాడుకున్నాం. మరి మీ చుట్టూ ఉన్న స్నేహితులతో, సమాజంతో మీరు ఎలా కృషి చేయాలి?



# సమవయస్క బృంద అభ్యసనం

**నిర్వచనం:**

విధానం, సమాచార మాధ్యమం, పద్ధతి, తత్త్వం, వ్యూహం మొదలైన అంశాలకు సంబంధించి ఒక ప్రసిద్ధి చెందిన భావన సమవయస్క బృంద అభ్యసనం.

## సమవయస్క బృంద అభ్యసనం  యువత

సెక్స్, లైంగికత, అవాంఛనీయ పదార్థాల వినియోగం, పునరుత్పత్తి ఆరోగ్యం, హెచ్.ఐ.వి. / ఎయిడ్స్, శృంగారం ద్వారా సంక్రమించే వ్యాధులు మొదలైన విషయాల్లో స్పష్టమైన, సరైన సమాచారం పొందడంలో నేటి సమాజంలో యువతకు తరచుగా ఇబ్బందులెదురౌతున్నాయి. దీనికి కారణాలు అనేకం. సామాజిక, సాంస్కృతిక కట్టుబాట్లు; మూఢనమ్మకాలు, ఆర్థిక వనరుల లేమి, సమాచారం అందుబాటులో లేకపోవడం మొదలైనవి ఈ కారణాల్లో ఉన్నాయి. చాలా సందర్భాల్లో స్వతంత్రంగా ఎదిగేందుకు అవసరమైన సమాచారాన్ని యువత విలువలకు, అభిప్రాయాలకు, జీవనశైలికి ఏమాత్రం సంబంధంలేని రీతిలో సమాచారాన్ని ఆచితూచి, కఠిన విధానాల్లో అందజేస్తారు.

ఈ అంశాలన్నింటిలోను సమర్థవంతంగా వ్యవహరించే విధానమే సమవయస్క బృంద అభ్యసనం. ఇది సమాన స్థాయి వారి మధ్య జరిగే సంభాషణ. ఒక బృందంలోని కొందరు అదే బృందంలోని మరికొందరిని చైతన్యవంతులను చేయడమే సమవయస్క బృంద అభ్యసనం. ఉదాహరణకు యువత పరస్పరం సమాచారాన్ని పంచుకుంటారు. వీరిలో కొందరు సమాచారాన్ని అందజేసేవారిగా ఉంటారు. సమవయస్కుల్లో ఒకరు పీర్ ఎడ్యుకేటర్‌గా వ్యవహరిస్తారు. వీరి సహాయంతో ఒక వయస్సుకు లేదా సామాజిక బృందానికి సంబంధించిన వారు పరస్పరం చర్చించుకుని, ఒక అంశానికి సంబంధించిన పరిజ్ఞానాన్ని అనియత విధానంలో పొందడమే సమవయస్క బృంద అభ్యసనం. కేవలం సమాచారాన్ని ఇచ్చి పుచ్చుకోవడం వల్ల మాత్రమే కాకుండా కృత్యాల ద్వారా నేర్చుకుంటారు.

కాబట్టి సమవయస్క బృంద అభ్యసనం సమాచార ప్రవాహానికి సరైన విధానం. యువత క్రియాశీలంగా ఉండేందుకు ఇది దోహదం చేస్తుంది. ఆటలు, ఆర్ట్ కాంపిటీషన్స్, రోల్-ప్లే మొదలైన భాగస్వామ్య విధానాల ద్వారా ఈ పద్ధతిలో అభ్యసనం జరుగుతుంది. ఏం ఆలోచించాలో, ఏం చేయాలో చెప్పేదిగా కాకుండా; ప్రతి అంశాన్ని చెప్పడం ద్వారా నేర్చుకోవడం కాకుండా ఒక నూతన దృక్కోణంలో చూసేందుకు ఈ విధానాలు ఉపకరిస్తాయి.


## సమవయస్క బృంద బోధకుడి/ బోధకురాలి (పీర్ ఎడ్యుకేటర్) పాత్ర

- గ్రూపులోని ప్రతి ఒక్కరు తమ అభిప్రాయాలను పంచుకుని, సమస్యలకు పరిష్కారాన్ని పొందేందుకు బృంద బోధకుడు/ బోధకురాలు సహకరిస్తారు.



- సమాచారాన్ని, పరిజ్ఞానాన్ని గ్రూపులోని అందరికీ పీర్ ఎడ్యుకేటర్ అందజేస్తారు. తాను చెప్పేవి ఆచరించడం ద్వారా ఆదర్శప్రాయులుగా నిలుస్తారు.
- ఈ బృందంలో తాను కూడా ఒక భాగం కావడం వల్ల గ్రూపు సభ్యుల భావోద్వేగాలను, ఆలోచనలను, అనుభూతులను, భాషను అర్థం చేసుకుని; సహానుభూతి (Empathy) వ్యక్తం చేయగలుగుతారు. అందువల్ల ఉత్తమంగా వ్యవహరించగలరు.
- తమ పరిధిలో రిస్క్ తీసుకునే ప్రవృత్తి యువకుల్లో తగ్గించేవిధంగా, సమాజ నియమ నిబంధనలను బృంద బోధకుడు / బోధకురాలు ప్రవర్తించగలరు.
- బృంద సభ్యులు ఉమ్మడి బలాలను, బలహీనతలను, అనుభవాలను పంచుకోగలరు. అందువల్ల ఆరోగ్యకరమైన, సానుకూల ప్రవర్తనను అవలంబించేలా గ్రూపు సభ్యులను పీర్ ఎడ్యుకేటర్ ప్రేరేపించగలరు, ప్రోత్సహించగలరు.

## పీర్ ఎడ్యుకేటర్ పాత్రను కింది పటం వివరిస్తోంది






## సమవయస్కులతో వ్యవహరించడం ఎలా?

సమవయస్కులతో విద్యాపరమైన, ఆరోగ్యపరమైన, సాంఘిక కృత్యాలు పంచుకోవడంలో పీర్ ఎడ్యుకేటర్స్ సుశిక్షితులై ఉంటారు. చిన్న బృందాల్లో, వ్యక్తిగతంగా పరస్పర చర్చల్లో పాల్గొని; గ్రూపు సభ్యుల సమస్యలు తీర్చేలా ఈ అభ్యసనం జరుగుతుంది.

- ఒక ప్రాంతంలో లేదా ఒక సామాజిక వర్గంలో కౌమారప్రాయంలోని బాలబాలికలను ముందుగా గుర్తించాలి.
- కౌమారప్రాయంలోని వారితో, వారి కుటుంబాలతో సత్సంబంధాలు కలిగిఉండాలి. దీనికోసం ముందుగా తమ గురించి, తాము చేసే పని గురించి పరిచయం చేయాలి.
- బడి బయట, అట్టడుగువర్గాలకు చెందిన వారిలో ఉన్న కౌమారప్రాయంలోని వారిని కలవాలి. మతం, కులం, వర్గం, లింగం, వైవాహిక స్థితి మొదలైన విషయాల్లో తేడాలు లేకుండా అందరినీ భాగస్వాములను చేయాలి. వారిని గౌరవించాలి. పేరు, వయస్సు, విద్యార్హతలు, చేసే పని మొదలైన సమాచారం సేకరించాలి.
- వారి చిరునామా, ఇతర వివరాలను రికార్డు కోసం సేకరించాలి.
- ప్రతి బృందంలో 10 నుండి 15 మంది ఉండేలా చిన్న చిన్న బృందాలను తయారు చేయాలి. ఈ చిన్న సమూహాలకు కింది విధానాల్లో సెషన్ నిర్వహించాలి.



**బృంద చర్చలు**



**డ్రామా, వీధినాటకాలు, రోల్‌ప్లే**




**క్విజ్ మరియు పోటీలు**



- ప్రతి సమూహానికి గ్రూపు సెషన్స్ కోసం తేదీ, సమయం నిర్ధారించాలి. గ్రూపు సభ్యుల అభిప్రాయాలకు లోబడి పీర్ లీడర్‌కు సహకరించేందుకు ఒక వాలంటీర్‌ను ఎంపిక చేసుకోవాలి.
- గ్రూపు సభ్యులందరికీ అందుబాటులో ఉండే స్థలాన్ని ఎంపిక చేసుకోవాలి. ఆ స్థలం సభ్యులందరూ సులభంగా చేరుకునేదిలా ఉండాలి. తల్లిదండ్రులు అభ్యంతరం వ్యక్తం చేయలేని సురక్షిత ప్రదేశాన్ని ఎంపిక చేసుకోవాలి.

## సమవయస్క బృంద అభ్యసన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం

సమవయస్క బృంద అభ్యసన కార్యక్రమం ఏర్పాటు చేయాలంటే చదివేందుకు, కరపత్రాల తయారీకి, సెషన్ నిర్వహణకు సామాగ్రి అవసరం. కింది అంశాలపై దృష్టి పెట్టాలి.

- స్నేహితులు ఒకరికొకరు సహాయం చేసుకునే పద్ధతులు
- సమాచారాన్ని, పరిజ్ఞానాన్ని పంచుకోవడం
- కొన్ని కృత్యాలు చేసేందుకు ప్రేరేపించడం
- ప్రోత్సాహం, భావోద్వేగపరమైన సహకారం అందజేయడం
- ఏకాగ్రతతో ఉండడం. తాము ముఖ్యమైన వారిమన్న భావన సమవయస్క బృంద సభ్యుల్లో కలిగేలా వ్యవహరించడం.
- అవసరమైన సామాగ్రి అందజేయడం.
- ఆదర్శప్రాయులుగా ఉండడం
- సాంఘిక నైపుణ్యాలను బోధించడం
- ఇంటి దగ్గర, పని ప్రదేశంలో పనులు చేసేందుకు అవసరమైన సహకారం అందజేయడం.
- కొత్త వ్యక్తులను, స్నేహితులను పరిచయం చేసుకోవడం
- పిల్లలు ఏదైనా చెప్పాలనుకున్నప్పుడు లేదా ఏదైనా పని చేయాలనుకున్నప్పుడు తల్లిదండ్రులకు నచ్చజెప్పడం
- కొత్త ప్రవర్తనకు అలవాటు చేయడం
- తప్పులు చేయకుండా హెచ్చరించడం
- ప్రతి ఒక్కరిలో ఉన్న ఉత్తమ లక్షణాలను ప్రశంసించడం
- అందరిపై దృష్టి పెట్టడం



# కమ్యూనిటీ మొబిలైజేషన్



సమాజాభివృద్ధికి పునాది వేసేది సమాజ సమీకరణ (కమ్యూనిటీ మొబిలైజేషన్). తమ తమ సామాజిక వర్గాల్లో మార్పును తెచ్చేందుకు అవసరమైన నైపుణ్యాలను అందజేయడం ద్వారా వ్యక్తులను, సమూహాలను చైతన్యవంతం చేస్తుంది.



## కమ్యూనిటీ మొబిలైజేషన్ - వివిధ అంచెలు

మొదటి అంచె : సమస్యను గుర్తించడం

రెండవ అంచె : సమస్య పరిష్కారానికి వ్యూహాన్ని ఎంపిక చేసుకోవడం

మూడవ అంచె : కమ్యూనిటీ మొబిలైజేషన్

నాలుగవ అంచె : ప్రజల భాగస్వామ్యం ద్వారా వ్యూహాన్ని అమలు చేయడం

ఐదవ అంచె : ఫలితాలను మూల్యాంకనం చేయడం, మెరుగుపర్చడం.

### సమస్యను గుర్తించడం

కమ్యూనిటీ మొబలైజేషన్‌కు ముందు సమాజ అభివృద్ధిలో అంతర్భాగమైన కీలకాంశాలను గుర్తించడం ప్రధానం.

ఉదా: వ్యక్తిగత పరిశుభ్రత, బాలల పరిరక్షణ, బాల్య వివాహాలు వంటివి.

### వ్యూహాన్ని ఎంపిక చేసుకోవడం

కొన్ని సమస్యల మూలాల్ని తెలుసుకోవడం అవసరం.

కొన్ని సమస్యల పరిష్కారాన్ని సంబంధిత కుటుంబ సభ్యులతో, వ్యక్తిగతంగా సంభాషించడం అవసరం.

### సమాజాన్ని భాగస్వామ్యం చేయడం

సమాజ పెద్దలు, విద్యావేత్తలతోపాటు సర్పంచ్, ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థల అధిపతులు, రాజకీయ నాయకులు, మొదలైన ప్రభావశీల వ్యక్తులను భాగస్వాములను చేసి వారి సహకారాన్ని పొందడం.

### మదింపు వేయడం, మెరుగుపర్చుకోవడం

అమలులో భాగంగా నిరంత పర్యవేక్షణ, ఫలితాల అంచన అవసరం. అవసరమైన చోట్ల వ్యూహాన్ని మార్చడం, తిరిగి మదింపు చేయడం.



## మొబిలైజేషన్‌కు అవసరమయ్యే నైపుణ్యాలు


**పరిజ్ఞానం :** కమ్యూనిటీ మొబిలైజేషన్ సూత్రాల గురించి తెలిసి ఉండాలి. ఆయా అంశాలకు సంబంధించి కారణాలు, ప్రభావాలు; కమ్యూనిటీ మొబిలైజేషన్‌కు సంబంధించిన నైతిక అంశాల పరిజ్ఞానం ఉండాలి.

**వైఖరులు :** తమ స్వంత ఊహలు, అభిప్రాయాలు, నమ్మకాలను పరీక్షించి, సవాలు చేసేందుకు సిద్ధంగా ఉండాలి. బృంద సభ్యులందరినీ గౌరవించాలి. వారి పట్ల ముందస్తు దురభిప్రాయాలు ఉండకుండా, అందరికీ అందుబాటులో ఉండేవిధంగా ఉండాలి. వేర్వేరు వ్యక్తులు వేర్వేరు అభిప్రాయాలు, దృక్కోణాలు కలిగిఉంటారన్న అవగాహన ఉండాలి.

**నైపుణ్యాలు :** చక్కటి భావ ప్రకటన నైపుణ్యాలు ఉండాలి. ప్రత్యేకించి వినడం; తమ జీవితాల గురించి, పరిస్థితుల గురించి స్వీయ విశ్లేషణను ఆయా బృందాలు రూపొందించుకునేందుకు అవసరమయ్యే సమన్వయ నైపుణ్యాలు ఉండాలి.

## మొబిలైజేషన్‌కు ఉపయోగించే కృత్యాలు

**సమాజంలోని తీవ్ర సాంఘిక సమస్యలను సమవయస్క బృందాలు గుర్తించాలి. పైన పేర్కొన్న సమాచార నైపుణ్యాలను వినియోగించి లేదా స్వీయ విధానాలను అవలంబించడం ద్వారా సమాజంలో అవగాహన కల్పించాలి. సమస్యల నివారణకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి.**






# సదుపాయాల కల్పన నైపుణ్యాలు






# సదుపాయాల కల్పన (facilitation) నైపుణ్యాలు – పరిచయం

ఈ విషయంలో అవగాహన వాలంటీర్లను శక్తివంతమైన, ప్రభావశీలమైన సైనికుల్లా తయారుచేస్తుంది. కౌమారప్రాయంలోని వారు ఎదుర్కొనే సమస్యలను నివృత్తి చేసేందుకు అవసరమైన పరిజ్ఞానం వాలంటీర్లలో కలుగుతుంది.

సదుపాయాల కల్పన నైపుణ్యాల భావనలను తెలుసుకోవడం వల్ల ‘అవగాహన కల్పన’ అభ్యాసం విజయవంతమవుతుంది. దీనివల్ల పార్టిసిపెంట్స్‌లో తామంతా ఒకటేనన్న భావన కలుగుతుంది.

## సదుపాయాల కల్పన (facilitation) అంటే ఏమిటి?

సదుపాయాల కల్పనలో భాగంగా ఆలోచనలు, అభిప్రాయాలు, అనుభవాలు, సామర్థ్యాలను పంచుకునేలా గ్రూపు సభ్యులను సౌలభ్యకర్త ప్రేరేపిస్తారు. ఉమ్మడి లక్ష్య సాధనకు, కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనకు ఇవన్నీ ఉపకరిస్తాయి.

పలు సందర్భాల్లో ఈ పద్ధతి ఉపయోగపడుతుంది. ఈ పద్ధతిని సమూహాల్లో వినియోగించినప్పటికీ వ్యక్తులనూ ఈ పద్ధతిలో ప్రేరేపించవచ్చు. ఈ కింది సందర్భాల్లో ఫెసిలిటేషన్ ఉపయోగపడుతుంది.

- నిర్ణయాలు తీసుకునేందుకు
- సమాచారాన్ని పంచుకునేందుకు
- ఏదైనా కృత్య ప్రణాళిక రూపొందించేందుకు
- ఇతరుల నుండి నేర్చుకునేందుకు
- సమస్యల పరిష్కారానికి

## సదుపాయాల కల్పన (facilitation) సామర్థ్యాల అవసరం

సదుపాయాల కల్పన నిర్ణయాలు తీసుకునేందుకు వీలుగా భాగస్వామ్యం వహించేందుకు, బాధ్యత పంచుకునేందుకు ప్రోత్సహిస్తుంది. సదుపాయాల కల్పన వల్ల గ్రూపు సభ్యులు తమ సామర్థ్యాలను, నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునేందుకు వీలు కలుగుతుంది. వ్యక్తుల మధ్య వివిధ దశల్లో సమన్వయానికి ఇది వీలు కల్పిస్తుంది. స్పష్టీకరణ, సంక్షోభ నివారణ, ప్రణాళిక మొదలైనవి ఈ దశలకు కొన్ని ఉదాహరణలు. అభ్యాసం, పర్యవేక్షణ ద్వారా వీటిని నేర్చుకుని, అభివృద్ధి చేసుకోవచ్చు. సదుపాయాల కల్పన సామర్థ్థాలను పెంచుకోవాలంటే నిరంతర అభ్యసన, మెరుగుదల తప్పనిసరి.



సదుపాయాల కల్పనకు అవసరమైన సూత్రాలు సమానత్వం, భాగస్వామ్యం, ధృవీకరణ. ప్రతి ఒక్కరి భాగస్వామ్య విలువను గుర్తించడం; తమ సామర్థ్యాలను, సృజనను, విశ్లేషణను గుర్తించి, వినియోగించుకునేలా ప్రతి గ్రూపు సభ్యుడిని చురుగ్గా పాల్గొనేందుకు ప్రోత్సహించడం బృంద కృత్యాలకు తప్పనిసరి. నైపుణ్యాల అవగాహన, పంచుకోవడం వల్ల వ్యక్తులు, బృందాలు అభివృద్ధికి, మార్పుకు ప్రణాళికను రూపొందించేందుకు దారి తీస్తుంది.

## సదుపాయాల కల్పన (facilitation) –విధానాలు

లక్ష్యం/కృత్యం, భాగస్వాములు, సమయం, గ్రూపు సభ్యుల అవసరాల ఆధారంగా సౌలభ్యకర్తలు పలు విధానాలను గ్రూపుల్లో అమలు చేస్తారు. ఈ విధానాలు వివిధ సమస్యలకు సమర్థవంతంగా పరిష్కారాలను సూచిస్తాయి. గ్రూపు అవసరాలకు అనుగుణంగా సౌలభ్యకర్తలు తమ విధానాలను మార్చుకోవాల్సి ఉంటుంది.

### సౌలభ్యకర్త ఎంచుకునే పద్ధతులు

కిందివాటిలో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ పద్ధతులను సౌలభ్యకర్త ఎంచుకోవాల్సి ఉంటుంది.

**ఆదేశపూర్వక పద్ధతి :**
భాగస్వాములకు సమాచారం అందజేసి, ఏం చేయాలో చెప్పడం. ఉదాహరణకు ‘ఈ విధంగా వర్క్ ప్లాన్‌ను రూపొందించాలి’ తరహాలో వివరించడం.

**అన్వేషణాత్మక పద్ధతి :**
ప్రశ్నలు అడిగి; భాగస్వాములను వారి అనుభవాలను, ఆలోచనలను చెప్పమనడం. ఉదాహరణకు ‘గతంలో జరిగిన బృంద సమావేశాల్లో మీకు ఉపయోగకరమనిపించింది ఏది’ తరహాలో ప్రశ్నలడగడం.

**ప్రాతినిధ్య పద్ధతి :**
వ్యక్తులకు లక్ష్యాలు, పాత్రలు, కృత్యాలు నిర్దేశించడం. ఉదాహరణకు గ్రూపుకు శిక్షణ ఇస్తున్నప్పుడు సంస్థాపరమైన లక్ష్యాలను సూచించాలి.

**భాగస్వామ్య పద్ధతి :**
చర్చలో పాల్గొని, వైయక్తిక అనుభవాలను పంచుకోవడం; మిగతా వారిని కూడా అలాగే చేయమనడం. ఉదాహరణకు ‘నైపుణ్యాలను పంచుకునే వర్క్‌షాప్‌ను నేను మొదటిసారి చేసింది...’ తరహాలో వివరించి, ఇతరులను ప్రేరేపించడం.




## బృందం – సదుపాయాల కల్పన (facilitation)

గ్రూపు సభ్యులు సమర్థవంతంగా పాల్గొనేలా చేసి, సానుకూల అభివృద్ధి సాధించేందుకు సౌలభ్యకర్త వైవిధ్యకరమైన పద్ధతులను ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది. గ్రూపు సభ్యుల అవసరాల పట్ల అవగాహన కల్పించుకోవడం లేదా అవసరాలు ఏమై ఉంటాయనే విషయంలో నిర్ణయం తీసుకోవడం ఉత్తమ రీతిలో ఫెసిలిటేట్ చేయడానికి ఉపకరిస్తుంది.

అడైర్ (అడైర్, 1986) ప్రకారం గ్రూపుల్లో ఉండే వ్యక్తులకు మూడు రకాల పరస్పర ఆధారిత అవసరాలుంటాయి. ఈ అవసరాలు కింద చూడవచ్చు.

- ‘ప్రక్రియ –సంబంధాలు –ఫలితాలు’ అనే వరుసమై దృష్టి పెట్టి లక్ష్యాలను ఛేదించడం
- వ్యక్తిగతంగా అభివృద్ధి చెంది సహకరించాలి. ఇందులో కిందివి అంతర్భాగం.

### ప్రతి ఒక్కరు సౌకర్యవంతంగా ఉండేలా చూడడం, ప్రతి ఒక్కరికి విలువ ఇవ్వడం







## భాగస్వాములయ్యేందుకు ప్రోత్సహించడం

- చిన్న సమూహాలుగా విభజించడం
- గ్రూపుతో చర్చించడం
- ఓపెన్ ఎండెడ్ ప్రశ్నలను ఉపయోగించడం
- స్తబ్దులుగా ఉన్న సభ్యులు పాల్గొనేలా ప్రోత్సహించడం
- సరైన దృశ్య శ్రవణ పరికరాల వినియోగం

## వినడం, పరిశీలించడం






## గ్రూపుకు మార్గదర్శకత్వం వహించడం


- టైమ్ కీపర్‌ను నియమించడం
- బృంద నియమాలను రెఫర్ చేయడం
- అవసరమైతే అజెండానుండి వైదొలగడం
- చొరవను, సమర్థతను ప్రోత్సహించడం
- స్వల్పకాలిక, దీర్ఘకాలిక కొనసాగింపు ప్రణాళికను రూపొందించడం

## నిర్ణయాల్లో ప్రామాణికతను నిర్ధారించుకోవడం

- నిర్ణయాలు తీసుకునే ప్రక్రియను సమీక్షించడం
- విధానాన్ని సమాచారాన్ని సమీక్షించడం
- నిర్ణయాన్ని సమీక్షించడం
- ప్రధాన నిర్ణయాలకు ముందుగా పోల్ నిర్వహించడం
- నిర్ణయానికి చివరితేదీల గురించి గ్రూపుకు గుర్తుచేయడం



## ముఖ్యాంశాల క్రోడీకరణ




### సానుకూలంగా పాల్గొనడం

గ్రూపులోని ప్రతి ఒక్కరికి నిర్ధారిత లక్ష్యాలు, కృత్యాలు, బాధ్యతలు ఉండడం వల్ల ఆరోగ్యకరమైన భాగస్వామ్యానికి చోటు కల్పిస్తుంది. భాగస్వాములందరిలో తాము శక్తిమంతులమన్న భావనను పెంపొందింస్తుంది.

### ఆరోగ్యకరమైన భాగస్వామ్యానికి కనీస నియమాలు


- ఒక సమయంలో ఒక్కరే మాట్లాడాలి. అందరూ ఒకేసారి మాట్లాడకూడదు.
- ఏదైనా చెప్పాల్సిఉంటే చేయి ఎత్తాలి.
- మిగతావాళ్లు చెప్పేది వినాలి.
- ఇతరుల అభిప్రాయాలను వేళాకోళం చేయడం, ఆ అభిప్రాయాలపై దాడి చేయడం చేయరాదు.
- దీర్ఘకాల సమావేశం జరిగితే విరామం అనంతరం సమయానికి తిరిగి హాజరు కావాలి.
- పరస్పరం గౌరవించుకోవాలి.



## భాగస్వామ్యానికి అడ్డంకులు

సానుకూల భాగస్వామ్యానికి బాహ్య అడ్డంకులతో పాటు అంతర్గత అడ్డంకులూ ఉంటాయి. వీటివల్ల చురుకైన భాగస్వామ్యం లోపిస్తుంది.

**బాహ్య అడంకులు**




## భౌతికపరమైన అడ్డంకులు

- శిక్షణా స్థలం అందుబాటు
- శిక్షణా స్థలంలో కనీస వసతులు
- ఫలహారాలు
- శిక్షణా స్థలంలో భద్రత, రక్షణ
- అంతరాయాలు : శిక్షణా స్థలం చుట్టూ శబ్దాలు, దృష్టిని మళ్ళించేవి ఉండడం; విద్యుత్తు, నీటి సరఫరాలో అంతరాయాలు.

## సాంఘికపరమైన అడ్డంకులు


- **వివక్ష :** చిన్న వయస్సు అనో, పెద్ద వయస్సు అనో; కులపరంగానో, మతపరంగానో కొందరిని సమూహంలో కలుపుకోవడం, సమూహం నుండి తొలగించడం. కొన్ని గ్రూపులకు చెందినవారిని ఉద్దేశ్యపూర్వకంగా తొలగించడం న్యాయ విరుద్ధం.
- **భాష, మాండలికాలు :** వ్యాఖ్యాత భాష తెలియడం/తెలియకపోవడం; వేర్వేరు భాషల వినియోగం మరొక అడ్డంకి.



## నిగూఢమైన అడ్డంకులు

- అనుకూలంగా లేని సమయం
- ప్రయాణాలకు, ఫలహారాలకు ఖర్చు.

## అంతర్గత అడ్డంకులు




- **భావోద్వేగాలు, భయాలు :** గ్రూపులో ఒకరిపై ఒకరికి కోపాలు, అసూయ, భయాలు, సంశయాలు, వ్యతిరేకత
- **అనుభవ రాహిత్యం లేదా పూర్వానుభవం లేకపోవడం :** వైవిధ్యభరితమైన అనుభవం ఉండడం కొన్ని గ్రూపులకు అదనపు సౌలభ్యం. మరికొన్ని గ్రూపులకు అది లేకపోవడం వల్ల లక్ష్యాలను, బాధ్యతలను నిర్దేశించడంలో ఇబ్బందులుంటాయి. కొందరికి అనుభవ రాహిత్యం, కనీస స్థాయిలో మాత్రమే అనుభవం ఉండడం వల్ల ఇలా జరుగుతుంది. అవాస్తవిక అంచనాలు, అవసరాలకు; గందరగోళం నెలకొనడానికి ఇది దారితీస్తుంది.
- **వైఖరి :** నిర్లక్ష్యం చేయడం. తాము పాల్గొనడంపై, గ్యాసిప్స్‌పై గ్రూపు సభ్యులకు భయాలుంటాయి. గ్రూపులో విభేదాల వల్ల అశాంతి నెలకొంటుంది. తద్వారా గ్రూపు కృత్యాలలో పాల్గొనడంలో వెనుకబాటు ఉంటుంది.
- **ఆత్మ విశ్వాసం, నిజాయితీ లోపించడం :** సిగ్గరులుగా ఉండే వ్యక్తుల్లో ఆత్మవిశ్వాసం లోపించడం కొత్త ఆలోచనలతో, సూచనలతో ముందుకు రావడాన్ని నిరోధిస్తుంది.



**కింది విధంగా అంతరాయాలను నిరోధించవచ్చు.**

- సమావేశ అజెండాకు అంగీకరించడం. సమావేశానికి / చర్చకు ముందుగానే కనీస నియమాలను రూపొందించడం
- ఇతరులు చెప్పేది జాగ్రత్తగా, శ్రద్ధగా వినాలి. తాము విన్నది సరైనదేనా లేదా మరోసారి అడిగి నిర్ధారించుకోవాలి.
- అనుభవం కలిగినవారు చెప్పేదానికి గౌరవం ఇవ్వాలి. వ్యూహాలు, క్షేత్రస్థాయి అనుభవాలు, నేర్చుకున్న గుణపాఠాలు పంచుకునేందుకు భాగస్వాములను ప్రోత్సహించాలి. వారి అనుభవాలకు, పరిజ్ఞానానికి విలువ ఇవ్వాలి.

**అంతరాయాలను ఎదుర్కోవడం**

**సదుపాయాల కల్పనపై ఈ సూచనలతో పాటు అంతరాయాలను నిరోధించే విధానాలనూ అవగతం చేసుకోవాలి. సాధారణంగా సమావేశాల్లో ఆధిపత్యం కనబరిచేవారు అంతరాయం కలిగిస్తారు. వారు ముందస్తు ప్రణాళికకు, అజెండాకు విరుద్ధంగా మాట్లాడతారు. పక్కనున్న వారితో సంభాషిస్తూ సమావేశానికి అంతరాయం కలిగిస్తారు. కొందరు తమకు తెలిసినదే సరైనదని నమ్మి, వాదనకు దిగుతారు. ఇతరుల ఆలోచనలపై దాడి చేస్తారు.**

- గ్రూపు ఆకాంక్షలను తెలుసుకోవాలి. వాటిని రాసుకుని, సమావేశం చివర్లో వాటిని సాధించేలా చూడాలి. లేదా ఏవైనా అంశాలు అసంపూర్తిగా ఉంటే మరో ఫాలో-అప్ సమావేశం నిర్వహించేందుకు అంగీకరించాలి.

## చర్చకు / సెషన్స్‌కు అంతరాయం కలిగించేవారితో ఎలా మెలగాలి?

- **సమిష్టి నిర్ణయం తీసుకోవాలి.** సమావేశంలో ఎవరైనా ఆధిపత్య ధోరణితో మెలుగుతూ, అజెండాకు లోబడకుండా ఉంటూ, ఒకే అంశాన్ని పలుమార్లు ప్రస్తావిస్తూ, సమావేశ నిర్వహణ విధానాన్ని విమర్శిస్తూ ఉంటే...
  - ముందుగా ఒప్పుకున్న అజెండాను గుర్తు చేయాలి. అయినా ఫలితం లేకపోతే విషయాన్ని గ్రూపుకు చెప్పాలి. ఆ వ్యక్తి పాల్గొనేతీరుపై అభిప్రాయాలు అడగాలి. గ్రూపు మద్దతు పొందాలి.
- **అజెండాను ఉపయోగించాలి. కనీస నియమాలు రూపొందించాలి.** ఎవరైనా అజెండాకు వ్యతిరేకంగా వెళ్తున్నా, సమావేశంలో ఇతరులతో సంభాషిస్తున్నా, మాటలతో ఇతరులను గాయపరుస్తున్నా...
  - భాగస్వాములకు అజెండా గురించి, కనీస నియమాల గురించి గుర్తు చేయాలి.
- **నిజాయితీగా ఉండాలి.** ఎవరైనా భయపెట్టినా, కలతపడేలా చేసినా, సవాలు చేసినా; గ్రూపు ధ్యాస మీ వైపు మళ్ళించుకోవాలంటే...



- జరుగుతున్న విషయాన్ని దాచిపెట్టడం కంటే స్పష్టంగా చెప్పడం మంచిది. గదిలో జరిగే విషయాల అవగాహన ప్రతి ఒక్కరికీ ఉంటుంది. మీరు నిజాయితీగా ఉంటే గ్రూపు మొత్తం మీ వెన్నంటే ఉంటుంది.

- **హాస్యాన్ని ఉపయోగించండి.** నవ్వు వచ్చే కామెంట్ చేయండి. జోక్ చెప్పండి. హాస్యం సన్నివేశాన్ని తేలిక పరుస్తుంది. హాస్యం ఒత్తిడి నివారణలో ఉత్తమమైంది.

- **బాడీ లాంగ్వేజ్ ఉపయోగించండి.** సమావేశంలో కొందరు ఇతరులతో సంభాషిస్తుంటే, నిశ్శబ్దంగా ఉండే వారు చర్చలో పాల్గొనాలని మీరు భావిస్తే; వారి కళ్లల్లోకి కళ్లు పెట్టి చూడడం ద్వారా వారి ధ్యాసను మళ్ళించి, మీ లక్ష్యాన్ని నెరవేర్చుకోవచ్చు.

- **విరామం తీసుకోండి.** పై సూచనలన్నీ పాటించినా, ఇవేవీ ఫలించకపోతే విరామం తీసుకునే సమయం వచ్చిందని అర్థం చేసుకోవాలి. అంతరాయం కలిగించే వ్యక్తిని గది బయటికి పిలవాలి. మీ ఫీలింగ్స్‌ను వినయంగా, నిక్కచ్చిగా చెప్పాలి. వారి ప్రవర్తన ఎలా అంతరాయం కలిగిస్తుంది వివరించాలి. అంతరాయం ముగిసేలా చూడాలి. జరుగుతున్నదేంటో కనుక్కొని, ఇతర పరిష్కార మార్గాలను అన్వేషించాలి.

## References:


http://www.slideshare.net/mobile/waqask/community-mobilization-12239088

https://www.unodc.org/pdf/youthnet/action/message/escap_peers_01.pdf

http://www.aau.org/sites/default/files/english

http://wwhttp://www.unicef.org/lifeskills/index_12078.html

http://www.ncert.nic.in/programmes

http://www.slideshare.net/mobile/eastleaf/basic-facilitation-skills




# *Notes*



## Notes



# *Notes*



## *Notes*

